
# జోరీగ




రావిపల్లి
నారాయణరావు

**వా**మనమూర్తికి కథలు రాయలనే కోరిక చాలా కాలం నుండి ఉంది. అతని కొలీగ్సు శివరావు, రాజారావు రాసే కథలు తరచు ప్రముఖ పత్రికల్లో పడడం చూసి అతను ఓర్వలేక పోయాడు.

ఒక రోజు పత్రికల నుండి పారితోషికం రాగానే ఆ యిద్దరు రచయితలు ఆఫీసులోని తమ తోటి ఉద్యోగులకు యిచ్చిన తేనీటి విందుకు వామనమూర్తి హాజరైనా, వారితో ఆనందాన్ని పంచుకోలేక పోయాడు మనసు అసూయతో నిండిపోయింది–

''ఉండండి వెధవల్లారా! వేచి ఉండండి' నేను కూడా కథలు రాయడం ప్రారంభించాను కొద్ది రోజుల్లో నా కథలు ప్రముఖ పత్రికల్లో ప్రచురింపబడక మానవు ఆ రోజు నేను మీ అందరికి ఓ హైక్లాసు హోటల్లో ఎటువంటి పార్టీ యిస్తానో చూస్తారుగా! ఈ బోడిపార్టీకే చచ్చు దద్దమ్మల్లా పొంగిపోతున్నారు వెధవ పీనుగులు ''– మనసులో అనుకున్నాడు వామనమూర్తి

ఎదుట వ్యక్తి మెప్పు పొందాలన్నా, అతని సహాయం అవసరం అనిపించినా, ఆ వ్యక్తిని బార్‌కు తీసుకెళ్ళి, ఒక సిటింగు పెట్టి, కాకాపట్టడం వామనమూర్తికి ఉగ్గుపాలతో వచ్చిన విద్య


పట్టు విడవని విక్రమార్కుడిలా వామనమూర్తి చాలా కథలు రాసాడు వార, పక్ష, మాసపత్రికలకు పంపాడు. అవి ఎప్పుడు పత్రికల్లో చోటు చేసుకుంటాయా అని ఎదురు చూసాడు పాపం ఆ కథలు పోస్టు చేసిన పది పదిహేను రోజులకే తిరిగి వచ్చాయి అయితే అతను నిరుత్సాహ పడలేదు. వారపత్రికల నుండి తిరిగొచ్చిన కథల్ని మాసపత్రికలకు, మాసపత్రికల నుండి తిరిగొచ్చిన వాటిని వారపత్రికలకు పంపుతూ యీసారి అవి ప్రచురింపబడకపోతాయా అన్న ఆశతో మనసు కుదుటపరచుకున్నాడు కాని అతని కోరిక నేరవేరలేదు. దాంతో రచయిత కావాలన్న పట్టుదల వామనమూర్తి మనస్సులో బాగా నాటుకుపోయింది... ఇక కథలు రాస్తే లాభం లేదనుకున్నాడు.'నాటకాల వైపు అతని మనస్సు మళ్ళింది షేక్స్పియర్ నాటకాలు చదివాడు. టాల్‌స్టాయ్ పుస్తకాలు తిరగేసాడు. ఆంగ్లరచనలు ఆధారంగా తీసుకుని రచనలు సాగిస్తే ప్రయోజనం ఉండకపోదన్న అభిప్రాయం అతని మనస్సులో చిగురెత్తింధి. నాటకరంగం అనుభవం సంపాదించడానికి, సాంస్కృతిక సమాజాలు ప్రదర్శించే నాటకాలు తిలకించాడు. నాటక కార్యకర్తల పరిచయం పెంచుకున్నాడు. వారి సలహాలు తీసుకున్నాడు. ఆ తర్వాత ఆంగ్ల కథలు కొన్నింటిని ప్రదర్శనకు యోగ్యమైన నాటకాలుగా తెలుగులో రూపొందించాడు. మంచి నాటకాలుగా రూపొందిన వాటిని ప్రచురణ కోసం పత్రికలకు పంపించాడు. అయితే ఆ నాటకాలు కూడా తన కథల్లాగే పుస్తకాల్లో ప్రచురణకు

నోచుకోలేదు. వారం పది రోజుల్లో అవి తిరిగి వచ్చాయి- 'దయచేసి మీ అమూల్య కాలాన్ని వృధాచేసుకోకండి. ప్రచురణకు పనికిరాని రచనలను పంపి మా సంపాదక వర్గాన్ని యిరకాటంలో పెట్టకండి?- అంటూ పత్రికా సంపాదకులు కొందరు వామనమూర్తి రాసిన నాటకాలపై రిమార్కు చేసి వాటిని తిప్పిపంపడం కూడా జరిగింది. ఆ రిమార్కు వామనమూర్తి గుండెల్లో త్రిశూలమై కూర్చుంది. ఇక చేసే రచనలను ప్రచురణకోసం పత్రికలకు పంపకూడదని తీర్మానించు కున్నాడు వామనమూర్తి. ఈ సారి అతని మనస్సు రంగస్థల నాటకాల మీదకు పోయింది. పత్రికల్లో ప్రచురణకు నోచుకోని ఎన్నో నాటకాలు, నాటికలు రంగస్థలంపై ప్రదర్శింపబడి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నాయి. అటువంటి నాటక రచయితల్లో చాలా మందికి సన్మానాలు, సత్కారాలు జరిగాయి. సాహిత్య సంస్థల నుండి పెక్కు బహుమతులు లభించాయి. ఆ విషయం తెలుసుకున్న వామనమూర్తి తన నాటకాలను రంగస్థలంపై ప్రదర్శించడానికి ప్రయత్నం చేసాడు. నాటక బృందాలను కలుసుకున్నాడు. తను రాసిన నాటకాలు వారికి చూపించాడు. తన నాటకాన్ని ఆ బృందం ప్రదర్శిస్తే ఆ నాటక ప్రదర్శనానికయే ఖర్చు పూర్తిగా తనే భరిస్తానని చెప్పాడు వామనమూర్తి. ఆ షరతులకు అంగీకరించిన నాటక సంస్థ, వార్షికోత్సవాల సందర్భాన వామనమూర్తి రచించిన నాటకాన్ని ప్రదర్శించడం జరిగింది. ప్రదర్శన ప్రారంభించిన పది పదిహేను నిముషాలకే రంగస్థలంపై ప్రేక్షకులు చెప్పుల వర్షం కురిపించడంతో ప్రోగ్రామ్ కేన్సిల్ చేసి చల్లగా అక్కడ నుండి జారుకున్నారు ఆర్గనైజర్లు. ఆ నాటక సమాజమే కాదు మరే సంస్థ కూడా వామనమూర్తిని దగ్గరకు చేరనీయలేదు, ఆనాటి నుండి.

నాటక సమాజాలపై ఆశను వొదులుకున్న వామనమూర్తి ఆకాశవాణి చుట్టూ తిరిగాడు కొన్నాళ్ళు. ఆలిండియా రేడియో వారు ఎటువంటి నాటికలు, నాటకాలు ప్రసారం చేస్తున్నది తెలుసుకున్నాడు.

ఒక ఇంగ్లీషు కథను ఆధారంగా తీసుకుని తెలుగులో 'చెవిలో జోరీగ' అన్న పేరుతో అరవైనిముషాల శ్రవ్యనాటకాన్ని రాసాడు వామనమూర్తి. అది అనువాద నాటకం కాదు. తన స్వంత రచన అని మిత్రులందరికీ చెప్పాడు. ఆ విధంగా రాసిన హామీ పత్రాన్ని నాటకంతోపాటు ఆకాశవాణికి సమర్పించు కున్నాడు కూడా.

'చెవిలో జోరీగ' నాటకాన్ని ప్రసారం చేయటానికి ఆమోదించినట్లు, ఆ నాటకాన్ని ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రసారం చేయనున్నట్లు ఆకాశవాణి నుండి వచ్చిన ఆమోద పత్రాన్ని, ఆఫీసు బిల్డింగులో ఉన్న అయిదు అంతస్తులు తిరిగి, పరిచయం ఉన్న వారికి, పరిచయం లేని వారికి చూపించి మురిసిపోయాడు




వామనమూర్తి.

నాటక ప్రసారం తేదీ, సమయం మరచి పోతారేమోనని ప్రసారానికి ఒక రోజు ముందు, అంటే శనివారం, మళ్ళీ అన్ని ఫ్లోరులకు వెళ్ళి మరొకసారి మిత్రులందరికి రిమైండ్ చేసి వచ్చాడు వామనమూర్తి. అంతకుముందు, ఇరవై పోస్టు కార్డులు కొని, ఆదివారం నాటకం – 'చెవిలో జోరీగ' – ప్రసారం అయిన తర్వాత, ఆ కార్డులపై సంతకం చేసి పోస్టు చేయవలసినదిగా కోరుతూ సన్నిహితులైన ఇరవైమంది మిత్రులకు ఆ కార్డులను యిచ్చి వచ్చాడు అతను. ఆ కార్డుల మీద ఆకాశవాణి అడ్రసు, శ్రోతల అభిప్రాయం వామనమూర్తే రాసాడు. మిత్రులు చేయవలసినది ఆ కార్డులపైన సంతకం మాత్రమే! అధిక సంఖ్యలో శ్రోతల దగ్గర నుండి ఉత్తరాలు వస్తే తన పాప్యులారిటీ పెరగ వచ్చునన్న అభిప్రాయం వామనమూర్తికి లేకపోలేదు. అతను ఆ సాయంత్రం మళ్ళీ అన్ని అంతస్తులకు వెళ్ళి, మిత్రులకు యిచ్చిన పోస్టుకార్డులపై సంతకాలు చేయించి తిరిగి తీసుకున్నాడు– వాళ్ళు పోస్టు చేయడం మరచిపోతారేమో నని.

* * * * * * *

వామనమూర్తి ఆ రోజు సాయంత్రం ఆఫీసు విడిచిపెట్టేసరికి ఆరు గంటలు దాటింది. ఆ రోజు శనివారం కాబట్టి మర్నాడు- అంటే ఆదివారం పోస్టల్ క్లియరెన్సు ఉండదు. మిత్రుల దగ్గర నుండి తీసుకున్న పోస్టు కార్డులు ఆ సమయాన పోస్టు బాక్సులో వేసినా, తపాలా బంట్రోతు ఆ బాక్సు నుండి ఉత్తరాలను తీసుకు వెళ్ళేది సోమవారం పది గంటలకు- ఆ అభిప్రాయంతో వామనమూర్తి ఇరవై పోస్టు కార్డులు ఆఫీసు నుండి యింటికి వెళ్తున్నప్పుడు దారిలో రోడ్డు ప్రక్కన కనబడ్డ పోస్టు బాక్సులో డ్రాప్ చేసి యిల్లు చేరుకున్నాడు.

* * * * *

ఆ రోజు రేడియోలో జరిగిన కార్యక్రమాలపై శ్రోత అభిప్రాయాలు అన్న ఉత్తరాల కార్యక్రమ ప్రసారం అవుతుండగా వామనమూర్తి మి బృందం 'చెవిలో జోరీగ' నాటకంపై శ్రోత అభిప్రాయాలు వినాలన్న కుతూహలంతో రేడియె చుట్టూ చేరారు.

"-గడచిన నెల ఆరోతేది ఆదివారం, విదేశంలో ఒ ప్రముఖ నాయకుడి అకాల మరణం కారణం భారతప్రభుత్వం ఆ రోజు సంతాపదినం ప్రకటించడంతో రేడియో కార్యక్రమాలన్నీ ఆదివార రద్దు చేయడం జరిగింది. 'చెవిలో జోరీగ' నాటక కూడా ఆ రోజు ప్రసారం కాలేదు. అయి వామనమూర్తి రచించిన 'చెవిలో జోరీగ' నాటక విన్నాం; చాలా అద్భుతంగా ఉంది, అలాం నాటకాలు తరచు ఆకాశవాణి ప్రసారం చేయగలద ఆశిస్తున్నాము. వామనమూర్తిగారికి వ ధన్యవాదాలు- అంటూ రాసిన ఉత్తరాలు సుమా ఇరవై మాకు అందాయి. దీనిని బట్టి, రేడియె నాటికలు వినకుండా కొందరు శ్రోతలు అభిప్రా వేదికకు ఉత్తరాలు రాస్తున్నట్లు వెల్లడవుతోం మరో విషయం- అలా వచ్చిన యిరవై ఉత్తరా పరిశీలించి చూస్తే, వాటిపై దస్తూరీ ఒకే వ్యక్తి అన్న అనుమానం మాకు కలుగుతోంది. ఇ నిజమైతే, అలాంటి పని ఒక్క రచయితే కాని మర వ్యక్తి చేయబోరని మేమ అభిప్రాయపడుతున్నాం"- ఆకాశవాణి జాబుల కార్యక్రమం విన్న తర్వాత పోస్టుకార్డుల మీ సంతకాలు చేసిన వామనమూర్తి మిత్రుల అటువంటి పొరపాటు పని యిటుపై మరెప్పుడ చేయకూడదని తీర్మానించుకున్నారు.

ఆ మరుసటి దినం ఆఫీసులో తలెత్తుకు తిరగలే పోయాడు వామనమూర్తి.